నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
26 మార్చి 2025
పేజీలు 8




# సైన్స్ కోర్సులు @ ఐసర్

**ఇంజినీరింగ్, మెడిసిన్‌లపై ఆసక్తి లేని వారికి, సైన్స్ రంగంలో రాణించాలనే వారికి, శాస్త్రవేత్తలు కావాలనుకునే వారికి, పరిశోధనా రంగంలో అడుగుపెట్టాలనుకునే వారికి ఇదొక సువర్ణావకాశం.. ఇటీవల విడుదలైన ఐసర్ నోటిఫికేషన్. దేశంలో పరిశోధనలతో ముడిపడిన చదువుల కొరత తీర్చడానికి కేంద్రం ప్రారంభించిన విశిష్ఠ విద్యాలయాలు ఐఐఎస్ఈఆర్‌లు (ఐసర్). వీటిలో ఇంజినీరింగ్ కాని ఇంజినీరింగ్, మెడిసిన్ కాని మెడిసిన్ కోర్సులను అందిస్తున్నాయి. ప్రారంభం నుంచే వినూత్న కరికులంతో పరిశోధనాత్మకమైన కోర్సులను అందిస్తూ దేశానికి అవసరమైన శాస్త్రవేత్తల వేదికగా నిలుస్తున్నాయి ఈ విద్యాలయాలు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న ఐసర్‌లలో ప్రవేశాల ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...**

- **ఐఐఎస్ఈఆర్:** సైన్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ రంగాలను మిళితం చేసి అత్యున్నత విద్యను అందించడానికి కేంద్రం ఐఐఎస్ఈఆర్‌లను ఏర్పాటుచేసింది. మొదట 2006లో కోల్‌కతా, పుణెలో ప్రారంభించింది. ప్రస్తుతం దేశంలో ఏడు ఐసర్‌లు ఉన్నాయి.

**ఐసర్ క్యాంపస్‌లు:** భోపాల్, బెర్హంపూర్, కోల్‌కతా, మొహాలీ, పుణె, తిరువనంతపురం, తిరుపతిల్లో ఈ సంస్థ క్యాంపస్‌లు ఉన్నాయి.

**ఆఫర్ చేస్తున్న కోర్సులు:** బీఎస్, బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ, బీటెక్ ప్రోగ్రామ్

- ఐదేండ్ల బీఎస్-ఎంఎస్ (డ్యూయల్ డిగ్రీ) ఇన్ కంప్యూటేషనల్ అండ్ డేటా సైన్సెస్- ఐసర్ కోల్‌కతా
- నాలుగేండ్ల బీఎస్ డిగ్రీ (ఎకనామిక్ సైన్సెస్)- ఐసర్ భోపాల్
- నాలుగేండ్ల బీఎస్ (ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సైన్సెస్)- ఐసర్ తిరుపతి
- నాలుగేండ్ల బీటెక్ (కెమికల్ ఇంజినీరింగ్, డేటా సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్)- ఐసర్ భోపాల్
- ఈ కోర్సులు పూర్తి రెసిడెన్షియల్ ఫుల్‌టైం కోర్సులు.

**అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో 2023/2024లో ఇంటర్ (సైన్స్ స్ట్రీమ్)ఉత్తీర్ణులు. 2025లో ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాసిన వారు/రాస్తున్నవారు అర్హులు. (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులు అయితే 55 శాతం మార్కులు వస్తే సరిపోతుంది)

- ఇంటర్ లేదా తత్సమాన కోర్సులో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీలో ఏవైనా మూడు సబ్జెక్టులు చదివి ఉండాలి.
- కంప్యూటేషనల్ అండ్ డేటా సైన్సెస్, ఎకనామిక్ సైన్సెస్, స్టాటిస్టికల్ సైన్సెస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం మ్యాథ్స్ తప్పనిసరిగా ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి.


**ప్రవేశాలు కల్పించే విధానం**

- ఐసర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఐఏటీ)- 2025
- ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు

**పరీక్ష విధానం**

- 60 ప్రశ్నలు ఇస్తారు. బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్ నుంచి 15 ప్రశ్నల చొప్పున ఇస్తారు.
- పరీక్ష కాలవ్యవధి 180 నిమిషాలు
- మల్టిపుల్ చాయిస్ విధానంలో ప్రశ్నలు ఉంటాయి
- ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. మొత్తం 240 మార్కులకు పరీక్ష ఉంటుంది.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంటుంది

**నోట్:** ఐఏటీ 2025 స్కోర్‌తో బెంగళూరులోని ఐఐఎస్సీలో బీఎస్ రీసెర్చ్, ఐఐటీ మద్రాస్‌లో బీఎస్ మెడికల్ సైన్సెస్ అండ్ ఇంజినీరింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలు కల్పిస్తారు. వీటికి సంబంధించిన వివరాలు ఆయా వెబ్‌సైట్‌లో చూడవచ్చు.




**బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ సీట్ల వివరాలు**

| ఐసర్ క్యాంపస్ | సీట్ల సంఖ్య |
|---|---|
| బెర్హంపూర్ | 300 |
| భోపాల్ | 300 |
| కోల్‌కతా | 280 |
| కోల్‌కతా (బీఎస్-ఎంఎస్ సీడీఎస్) | 30 |
| మొహాలీ | 270 |
| పుణె | 288 |
| తిరువనంతపురం | 320 |
| తిరుపతి | 350 |
| మొత్తం | 2138 |

**పూర్తి వివరాల కోసం**

The Chairperson,
Joint Admissions Committee 2025,
Indian Institute of Science Education and Research (IISER) Tirupati,
Venkatagiri Road,
Tirupati - 517619,
Andhra Pradesh, India.
**Email:** ask2025@jac. iisertirupati. ac.in
**Phone Number:** +91 877 2500 910 (2 PM to 5 PM, Working Days).

| బీఎస్/బీటెక్ డిగ్రీ | సీట్ల సంఖ్య |
|---|---|
| ఐసర్ భోపాల్ (బీటెక్)- | 140 |
| ఐసర్ భోపాల్ (ఎకనామిక్స్ సైన్సెస్)- | 35 |
| ఐసర్ తిరుపతి (ఎకనామిక్ అండ్ స్టాటిస్టికల్ సైన్సెస్)- | 50 |
| మొత్తం సీట్ల సంఖ్య - | 225 |

**ముఖ్యతేదీలు**

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: ఏప్రిల్ 15
దరఖాస్తు సవరణ తేదీలు: ఏప్రిల్ 21-22
హాల్‌టికెట్ల డౌన్‌లోడింగ్: మే 15 నుంచి
ఐఐఎస్ఈఆర్ ఆప్టిట్యూడ్ టెస్ట్: మే 25
ఆన్సర్ కీ విడుదల: మే 25
వెబ్‌సైట్: https://iiseradmission.in




కేశవపంతుల వేంకటేశ్వరశర్మ